LAKSHMI GANPATHI - VANGALA KUMAR SWAMY
GK MEDIA

తాజా సినిమా
తెలుగు సినిమా నేస్తం

ఎడిటర్ & పబ్లిషర్ : వంగాల కుమారస్వామి | 9963444643 | www. tazacinema.in | e-mail:tazacinema22@gmail.com | గురువారం, 19.02.2026

భార్య సురేఖకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మెగాస్టార్ చిరంజీవి

మెగాస్టార్ చిరంజీవి మరోసారి తన స్టార్‌డమ్‌కు మించి, తనలోని భావోద్వేగాన్ని, కృతజ్ఞతను చూపించారు. తన భార్య సురేఖకు పుట్టినరోజు సందర్భంగా ఆయన రాసిన హృద్యమైన సందేశం నిజాయితీతో, ఆప్యాయతతో అభిమానుల హృదయాలను గెలుచుకుంటోంది. ''నా ప్రతి అడుగులో నా వెంట నడిచిన సురేఖకు జన్మదిన శుభాకాంక్షలు. 1980 ఫిబ్రవరి 20న మనం వివాహం చేసుకున్న నాటినుంచి నువ్వే నా బలంగా మారావు. ఈరోజు నీ పుట్టినరోజును, ముందుగానే మన వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న ఈ వేళ నా మనసు కృతజ్ఞతతో నిండిపోయింది. నువ్వే మన కుటుంబానికి కేంద్రబిందువు. అందరినీ ప్రేమతో కట్టిపడిపేశక్తి. నా కుటుంబ సభ్యులను నీ వారిలా చూసుకుని, ప్రతి సందర్భంలో వారికి అండగా నిలబడి, నా తల్లిదండ్రులకు నిజమైన కూతురిలా మారావు. వారు కూడా నిన్ను అంతే ప్రేమతో దగ్గర చేసుకున్నారు. నా విజయానికి రహస్యం ఏమిటి అని ఎవరైనా అడిగితే...అది నా ప్రతిభ, కృషి కాదు — "అది నువ్వే". ఎందుకంటే నువ్వు ప్రతి బాధ్యతను తీసుకున్నావు కాబట్టి నేను నా వృత్తిపై పూర్తిగా దృష్టి పెట్టగలిగాను. ప్రతి కష్టంలోనూ, ప్రతి ఆనంద వేడుకలోనూ మనందరినీ ఒకటిగా నిలబెట్టేది నువ్వే. నువ్వు కేవలం నా భార్య మాత్రమే కాదు...నా బలం, నా అండ, నా ప్రశాంతత. ఈరోజు నీ పుట్టినరోజు సందర్భంగా, అలాగే మన వివాహ వార్షికోత్సవం దగ్గరపడుతున్న ఈ సమయంలో, నా మనసు నుంచి ఒక మాట — నీ వల్లే నేను ఈరోజు ఇలా ఉన్నాను. ఎప్పటికీ ప్రేమతో... ఎల్లప్పుడూ నీతోనే. ఈ పోస్టు కేవలం పుట్టినరోజు శుభాకాంక్ష మాత్రమే కాదు... 46 ఏళ్ల అనుబంధానికి ఒక గొప్ప ట్రిబ్యూట్. ప్రతి విజయం వెనుక ఒక మౌనమైన శక్తి ఉంటుందని, మెగాస్టార్ చిరంజీవి జీవితంలో ఆ బలం ఎప్పుడూ సురేఖ గారే అని ఇది గుర్తు చేస్తోంది.

"క్రేజీ కల్యాణం" నుంచి అనుపమ పరమేశ్వరన్ బర్త్ డే పోస్టర్

నరేష్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "క్రేజీ కల్యాణం". ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం. 2గా ప్యాషనేట్ ప్రొడ్యూసర్ బూసమ్ జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొందిస్తున్నారు. ఈ రోజు బ్యూటిఫుల్, టాలెంటెడ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ బర్త్ డే సందర్భంగా ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ "క్రేజీ కల్యాణం" మేకర్స్ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో పెళ్లి కూతురిగా సంతోషంగా డ్యాన్స్ చేస్తున్న అనుపమ స్టిల్ ఆకట్టుకుంటోంది. ఆమె ఈ చిత్రంలో కీర్తి అనే క్యారెక్టర్ లో ప్రేక్షకులను అలరించనుంది. పెళ్లి చుట్టూ సాగే ఆసక్తికరమైన కథతో కంప్లీట్ ఎంటర్ టైన్ మెంట్ తో సాగే చిత్రమిది. తెలంగాణలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో "క్రేజీ కల్యాణం" సినిమా చిత్రీకరణ జరిపారు. సురేష్ బొబ్బిలి "క్రేజీ కల్యాణం" సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు.

ఇళయరాజా సార్ చెప్పిన ఆ ఒక్క మాటతోనే మేము సక్సెస్ కొట్టేశాం: హీరో తక్ష్

తక్ష్, మటిల్డా హీరోహీరోయిన్లుగా నటించిన ఇంగ్లీష్ ఫీచర్ ఫిల్మ్ 'ఏ బ్యూటీఫుల్ బ్రేకప్'. అజిత్ వాసన్ ఉగ్గిన రచన, దర్శకత్వంలో ఒక ట్రెండ్ సెట్టింగ్ రొమాంటిక్ హారర్ థ్రిల్లర్‌గా రూపొందింది, ఫిబ్రవరి 13న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రాన్ని 5 నేచర్స్ మూవీస్ ఇంటర్నేషనల్ సంస్థ నిర్మించింది. మాస్ట్రో ఇళయరాజా సంగీతంలో ముద్రగడ రంగారావు, ఉగ్గిన సత్యనారాయణరావు సమర్పించిన ఈ చిత్రం, విడుదలైన అన్ని చోట్ల ట్రెమండస్ రెస్పాన్స్‌ను సొంతం చేసుకుని, సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తమ సంతోషాన్ని తెలిపేందుకు సక్సెస్ మీట్‌ను నిర్వహించారు. ఇంగ్లీష్ భాషలో విడుదలైన ఈ చిత్రాన్ని త్వరలోనే హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం భాషల్లో డబ్ చేసి విడుదల చేయనున్నట్లుగా మేకర్స్ ఈ కార్యక్రమంలో తెలిపారు. చిత్ర హీరో తక్ష్ మాట్లాడుతూ.. ముందుగా మీడియాకు థ్యాంక్స్ చెప్పకుంటున్నాను. మొదటి నుంచి ఎంతో సపోర్ట్ చేస్తూ వస్తున్నారు. ఈ వేడుకకు మా హీరోయిన్ రావాల్సి ఉంది. ఇంపార్టెంట్ ప్రాజెక్ట్ నిమిత్తం ఆమె విదేశాల్లో ఉంది. రాలేకపోయినందుకు ఆమె సారీ చెప్పారు. త్వరలోనే అందరితో మరో ప్రెస్ మీట్ చాలా పెద్దగా నిర్వహిస్తాం. ఈ వేడుకకు గెస్ట్‌గా వచ్చిన సంజయ్ గారికి థ్యాంక్స్. సినిమా విషయానికి వస్తే.. ముందు ఈ కథని చాలా చిన్నదిగా స్టార్ట్ చేశాం. దర్శకుడు పూర్తి స్థాయి కథ రెడీ చేసిన తర్వాత మైండ్ బ్లోయింగ్. ఇళయరాజాగారే స్టన్ అయ్యారు. ఇది ఛాలెంజింగ్ ప్రాజెక్ట్.. నేను ఇంత వరకు ఇలాంటి సబ్జెక్ట్ చేయలేదని అన్నారంటే.. కథలో ఉన్న డెప్త్ ఏంటనేది అర్థం చేసుకోవచ్చు. ఎవరైనా చూడకపోయి ఉంటే ఒకసారి చూస్తే అదేంటో అర్థమవుతుంది. రాజా సార్ చెప్పిన ఆ ఒక్క మాటతోనే మేము సక్సెస్ కొట్టేశాం. ఒక బాటిల్‌లో బంధించిన ఆత్మలతో దర్శకుడు ఒక ట్రూ స్టోరీని నడిపారు. ఇలాంటి స్టోరీ ఇప్పటి వరకు ఎక్కడా చూసి ఉండరు. రెండు పాత్రలతో దర్శకుడు ఈ సినిమా చేయడం నిజంగా ఓ అద్భుతం. దర్శకుడు అజిత్ చిన్న పాయింట్‌తో స్టోరీని ఎంతో అద్భుతంగా రెడీ చేశారు. అందుకే అందరూ ఈ సినిమాను చూసేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. త్వరలోనే అన్ని భాషల్లోనూ రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు ఈ సినిమాను చూపించనున్నాం. రాజా సార్ ఇచ్చిన మ్యూజిక్ గురించి అంతా మాట్లాడుకుంటున్నారు. ఒక సినిమాను మ్యూజిక్‌తో ఎంత వరకు తీసుకెళ్లవచ్చో.. రాజా సార్ ఈ సినిమాతో మరోసారి నిరూపించారు. మ్యూజిక్‌ని బేస్ చేసుకుని, త్వరలోనే చెన్నైలో ఒక బిగ్గర్ ఈవెంట్ ప్లాన్ చేస్తున్నాం. రెండు పాత్రలతో ప్రేక్షకులను మెప్పించడం చాలా కష్టం. కానీ రాజా సార్ మాకు చాలా సులువు చేశారు. సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్ ఇలా అన్ని సాంకేతిక విభాగాల్లో టాలెంటెడ్ టెక్నీషియన్స్ పని చేశారు. అందుకే ప్రపంచం మొత్తానికి ఈ సినిమాను చూపించాలని అనుకుంటున్నాం.

అనిల్ రావిపూడి క్లాప్ తో సత్యదేవ్ నూతన చిత్రం

హీరో సత్యదేవ్ తన కొత్త చిత్రానికి శ్రీకారం చుట్టారు. సత్యదేవ్ నటిస్తున్న 15వ చిత్రమిది. ఈ చిత్రాన్ని త్రిశూల్ విజినరీ స్టూడియోస్ బ్యానర్ పై బి.నరేంద్ర రెడ్డి నిర్మిస్తున్నారు. కంప్లీట్ ఎంటర్ టైనింగ్ స్క్రిప్ట్ తో దర్శకుడు లక్ష్మీనారాయణ పుట్టంచెట్టి రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా నాయికగా నటిస్తోంది. ఈ రోజు హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో ఈ మూవీ పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా హాజరై హీరో హీరోయిన్లపై క్లాప్ ఇచ్చారు. యంగ్ ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి కెమెరా స్విఛ్ ఆన్ చేశారు. లక్ష్మీనారాయణ పుట్టంచెట్టి ఫస్ట్ షాట్ కు డైరెక్షన్ చేశారు. ఈ సందర్భంగా అతిథిగా వచ్చిన ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి మాట్లాడుతూ నా స్నేహితుడు ప్రొడ్యూసర్ నరేంద్ర మరో మంచి చిత్రాన్ని చేస్తున్నారు. హీరో సత్యదేవ్ గారు ఒక ఔట్ అండ్ ఔట్ ఎంటర్ టైనర్ లో నటిస్తున్నారు. ఈ సినిమా ఆయనకు బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అవుతుంది. ఈ సినిమా సాధించబోయే విజయం గురించి తర్వాత మళ్లీ మాట్లాడుతాను. డైరెక్టర్ లక్ష్మీనారాయణకు కూడా ఈ సినిమా మంచి పేరు తీసుకొస్తుంది. ఈ టీమ్ అందరికీ కంగ్రాట్స్ చెబుతున్నా. అన్నారు. డైరెక్టర్ లక్ష్మి నారాయణ పుట్టంచెట్టి మాట్లాడుతూ మా సినిమా జానర్ ఏంటి అని అందరూ అడుగుతున్నారు. అందరి పెదాలపై నవ్వుల పూయించే చిత్రమిది. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ కు వెళ్తున్నాం. రామ్ మిరియాల అన్న మా సినిమాకు మంచి మ్యూజిక్ చేస్తున్నారు. ఫస్ట్ టైమ్ ఒక కంప్లీట్ మూవీకి ఆయన సంగీతాన్ని అందిస్తున్నారు. సత్యదేవ్ గారి కెరీర్ లో ఇదొక పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నా. మాకు సపోర్ట్ చేసేందుకు ఇక్కడికి వచ్చిన అతిథులకు, మీడియా మిత్రులకు థ్యాంక్స్. అన్నారు.

'హే బల్‌వంత్' తో నా కెరీర్‌లో బిగ్గెస్ట్ కమర్షియల్ బ్లాక్‌బస్టర్ హిట్ : కథానాయకుడు సుహాస్

ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి, ఈషా వంటి బ్లాక్‌బస్టర్స్ చిత్రాలను అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటిల సక్సెస్‌ఫుల్ ద్వయం తాజాగా నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీవాస్ వర్క్స్ బ్యానర్స్ పై 'హే బల్‌వంత్' (హే భగవాన్ చిత్రం టైటిల్ మార్పు) అనే ఫుల్‌లెంగ్త్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ చిత్రంలో సుహాస్, శివానీ నాగారం , సీనియర్ నటుడు నరేష్, యాంకర్ స్రవంతి ప్రముఖ పాత్రల్ని పోషించారు. గోపీ అచ్చర దర్శకత్వంలో త్రిశుల్ విజనరీ స్టూడియోస్ పతాకంపై బి.నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీని ఫిబ్రవరి 20న రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రంకు సంబంధించి నాట్ ఏ టైటిల్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హీరో సందీప్ కిషన్ విచ్చేశాడు. ఈసందర్భంగా కథానాయకుడు సుహాస్ మాట్లాడుతూ '' నన్ను ఎప్పుడూ ఎంకరైజ్ చేసే హీరో సందీప్‌కిషన్‌కు నా కృతజ్ఞతలు. టీమ్ అంతా ఎంతో కష్టపడి ఈ సినిమా చేశారు. నా తోటి ఆర్టిస్టులు ఈ సినిమా కోసం ఎంతో హార్డ్ వర్క్ పెట్టారు. ఈ సినిమా సంగీత దర్శకుడు వివేక్ సాగర్ మ్యూజికల్ నైట్ లా ఉంటుంది. నిర్మాత ఎక్కడా రాజీపడకుండా ఈ సినిమా చేశాడు. సినిమా షూటింగ్ అంతా ఎంతో పాజిటివ్‌గా జరిగింది. వంశీ నందిపాటి గురించి ఇంతకు ముందు విన్నాను. ఈసినిమాతో ఆయనెంటో తెలిసింది. ఆయన మంచి ప్లానింగ్‌తో సినిమా మీద బజ్ తీసుకొచ్చాడు. దర్శకుడు గోపీ ఈ సినిమాతో ఆయన డ్రీమ్ నెరవేర్చుకున్నాడు. ఎంతో కష్టపెట్టి ఓ మంచి సినిమా తీశాడు. శివానీ, సుదర్శన్‌లు ఇద్దరూ సూపర్‌గా యాక్ట్ చేశారు. నా కెరీర్‌లో మజిలీ సినిమాతో బ్రేక్ వచ్చింది. మంచి ఆఫర్లు వస్తున్నాయి. ఆ సమయంలోనే పెద్ద హీరోయిన్‌తో ఓ సినిమాలో ఆఫర్ వచ్చింది. సినిమాలో హీరోయిన్‌తో క్లోజ్‌గా ఉండే పాత్ర అది. నా ముందే ఒకాయన సెట్‌లో ఇంతనెందుకు పిలిచారు? కానీ కట్ చేస్తే కీర్తిసురేష్‌తో కలిసి ఉప్పు కప్పురంబు అనే సినిమా చేశాను. నేను గ్రేట్‌గా ఫీలయిన మూమెంట్ అది. ఎవరైనా మిమ్మలను తక్కువ చేసి మాట్లాడితే మీరు నవ్వి ఊరుకోండి.. ఎవరైనా ఏదైనా సాధించవచ్చు. ఇక 'హే బల్‌వంత్ 'తో నాకు పెద్ద హిట్ వస్తుందని నమ్ముతున్నాను' అన్నారు.



27న మహేష్ విట్ట ఉత్తుత్త హీరోలు

'ఉత్తుత్త హీరోలు' సినిమాను ఎంవిఎం పిక్చర్స్ బ్యానర్ పై మహేష్ విట్టా నిర్మించారు . హాస్య నటనకు పేరుగాంచిన మహేష్ విట్టా తొలిసారిగా నిర్మాణంలోకి అడుగుపెట్టారు, రాయలసీమ నేపథ్యంలో సాగే కథనాన్ని ఎంచుకున్నారు. మహేష్ విట్ట ఈ ప్రాజెక్ట్ లో నిర్మాత మరియు హీరోగా రాబోతున్నాడు. ఈ రాయలసీమ నేపథ్యంలో సాగే ఈచిత్రంలో నాలుగు ప్రధాన పాత్రలు ఉంటాయి. "ఉత్తుత్త హీరోలు" రాయలసీమ ప్రాంతం నేపథ్యంలో హాస్యం మరియు ఉత్కంఠభరితమైన అంశాలను మిళితం చేస్తూ ఆకర్షణీయమైన కథనాన్ని అందిస్తుందని చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు, అలాగే "రాయలసీమ నుండి వచ్చిన మొదటి కట్లెట్ ఫిల్మ్" మరియు చిత్ర షూటింగ్ మొత్తం కడప జిల్లాలో చేసినట్లు, కడప జిల్లా నుండి ఎంచుకున్న 75 మంది నూతన నటీనటులను పరిచయం చేస్తున్నట్లు మహేష్ విట్ట తెలిపారు. ప్రామాణికమైన రాయలసీమ భాష మరియు యాసలతో, ఈ చిత్రం ప్రేక్షకులను ఆకర్షించడానికి ఫిబ్రవరి 27న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

విష్ణు విన్యాసం' మంచి సెలబ్రేషన్ లాంటి సినిమా: శ్రీ విష్ణు

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీవిష్ణు హిలేరియస్ ఎంటర్‌టైనర్ 'విష్ణు విన్యాసం'తో థియేటర్లలో అలరించబోతున్నారు. నూతన దర్శకుడు యదునాథ్ మారుతీ రావు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నయన సారిక కథానాయికగా నటించింది, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు జి నిర్మించారు. ఈ చిత్రం ఈ నెల 28న థియేటర్లలోకి రానుంది. మేకర్స్ ఇప్పుడు హైలీ ఎంటర్‌టైనింగ్ టీజర్ లాంచ్ చేశారు. విష్ణు పాత్రకు జాతకాలంటే పిచ్చి, అతని తండ్రి మాత్రం డబ్బునే దేవుడిలా భావిస్తాడు. చిన్న నిర్ణయం తీసుకునే ముందు కూడా వాస్తు చూసే అతని అలవాటు కథలో హాస్యాన్ని తీసుకొస్తుంది. ఈ గందరగోళ మధ్యలో అతను ప్రేమలో పడతాడు. కానీ ఆ అమ్మాయి అతనికంటే అనూహ్యంగా ప్రవర్తిస్తుంది. ఒక క్షణం ప్రేమగా ఉంటే, మరో క్షణం తనకో అబ్బాయిని వెతకమని అడుగుతుంది. ఈ డైనమిక్‌తో ఒక కొత్త తరహా, క్విర్కీ లవ్ స్టోరీ ఆకట్టుకుంటుంది. టీజర్ ప్రారంభం "Use Headphones" అనే వార్నింగ్‌తో, ఒక సరదా ఎమోజీతో మొదలవుతూ వినోదభరితమైన ప్రయాణానికి ఆహ్వానిస్తుంది. ప్రపోజల్, కిస్ సీన్లు యూత్‌ఫుల్ హ్యూమర్‌తో ఆకట్టుకుంటాయి. కథనాన్ని వినూత్నంగా, అత్యంత ఫన్నీగా ప్రెజెంటర్ చేశారు దర్శకుడు యదునాథ్ మారుతి రావు. కామెడీలో తన ప్రత్యేకతను మరోసారి నిరూపించారు శ్రీ విష్ణు. ఆయన టైమింగ్, రియాక్షన్స్ ప్రేక్షకులకు నవ్వులు పంచాయి. నయన సారిక పాత్రలోని ఆఫ్‌బీట్ ఛార్మ్ కామెడీని మరింత పెంచుతుంది. వారి కెమిస్ట్రీ సరదా అల్లరి, యూనిక్ డైలాగ్స్ తో మెప్పిస్తుంది. టీజర్ లాంచ్ ఈవెంట్ లో హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ టీజర్ లాంచ్ ఈవెంట్ కి వచ్చిన మీడియా మిత్రులకు. ఆడియన్స్ అందరికీ థాంక్యూ. టీజర్ మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. సినిమా 28న రిలీజ్ అవుతుంది. తప్పకుండా మీ అందరికీ బాగా నచ్చుతుంది. ఫస్ట్ హాఫ్ యంగ్ బ్యాచ్ కి పిచ్చిపిచ్చిగా కనెక్ట్ అవుతారు. సెకండ్ హాఫ్ అంత ఫ్యామిలీస్ కి విపరీతంగా నచ్చుతుంది. చివరి 15 నిమిషాలు కుర్రాళ్ళకి ఫ్యామిలీకి అందరికీ నచ్చుతుంది. ఇది ఒక మంచి సెలబ్రేషన్ లాంటి సినిమా. తప్పకుండా మీరందరూ థియేటర్స్ లో ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను. ఇది ఒక స్ట్రైస్ బస్టర్ లాగా ఉంటుంది. చాలా మంచి డైలాగులు ఉంటాయి. డైరెక్టర్ మారుతి రావు గారు ఒంగోలు నేపథ్యంలో తీసుకున్నారు. చాలా కొత్త పదాలు ఇందులో ఉంటాయి. ఇప్పటివరకు చూసిన అందరూ కూడా డైలాగ్స్ కి విపరీతంగా నవ్వుతున్నారు. ఈ సినిమా ప్రొడ్యూస్ చేసిన మా నిర్మాతలకి థాంక్యూ సో మచ్. అలాగే టెక్నీషియన్స్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. నయన్ సారిక చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. ఈ సినిమాలో నటించిన అందరూ చక్కగా పెర్ఫార్మ్ చేశారు. 28న అందరూ ఫ్యామిలీతో కలిసి థియేటర్స్ కి వెళ్ళండి. మీ అందరికీ నచ్చుతుంది.

మే 1న గ్రాండ్ గా "సమ్మర్ హాలిడేస్"

కథా బలమున్న చిత్రాలను ప్రేక్షకులకు అందిస్తూ సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ గా, డిస్ట్రిబ్యూటర్ గా పేరు తెచ్చుకున్నారు ధీరజ్ మొగిలినేని. ఆయన రీసెంట్ గా పంపిణీ చేసిన కపుల్ ఫ్రెండ్లీ మూవీ ప్రేక్షకుల ఆదరణతో సూపర్ హిట్ అయ్యింది. ఈ నేపథ్యంలో తన ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై "సమ్మర్ హాలిడేస్" పేరుతో కొత్త సినిమాను అందించేందుకు ధీరజ్ మొగిలినేని సిద్ధమవుతున్నారు. చిల్డ్రన్ మూవీగా నిర్మించిన "సమ్మర్ హాలిడేస్" సినిమా టైటిల్ ను ఈ రోజు అనౌన్స్ చేశారు నిర్మాత ధీరజ్ మొగిలినేని. మన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసే ఒక అందమైన కథతో దర్శకుడు శ్రీకర్ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో మాస్టర్ రోహన్ రాయ్, మాస్టర్ అరుణ్ కీలక పాత్రల్లో నటించారు. రోహన్ రాయ్ 90's మిడిల్ క్లాస్ బయోపిక్, భర్త మహాశయులకు విజ్ఞప్తి వంటి హిట్ చిత్రాల్లో నటించి బాల నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. మాస్టర్ అరుణ్ 35 చిన్న కథ కాదు సినిమాతో ఫేమ్ అయ్యారు. వీళ్లిద్దరికీ "సమ్మర్ హాలిడేస్" మూవీ మరింత పేరు తీసుకురానుంది. మే 1 "సమ్మర్ హాలిడేస్" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఒక ఇంట్రెస్టింగ్ ఎంటర్ టైనర్ గా ప్రేక్షకుల్ని ఈ సినిమా ఆకట్టుకోనుంది.

ఒకే వేదికపై 12 భారతీయ సినీ పరిశ్రమలు

KALYAN JEWELLERS
INCA AWARDS

భారతీయ జాతీయ సినీ అకాడమీ(INCA) ఈరోజు 2026 ఏప్రిల్ 15 & 16 తేదీలలో ముంబైలో జరగనున్న కళ్యాణ్ జ్యువెలర్స్ INCA అవార్డుల ప్రారంభ ఎడిషన్ తేదీలను ప్రకటించింది. ఈ అవార్డులు, భారతీయ సినీ చరిత్రలో ఒక కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టనున్నాయి. భారతదేశంలోని 12 భాషల సినీ పరిశ్రమలను ఒకే అకాడమీ కింద కలిపే తొలి జాతీయ వేదికగా INCA రూపుదిద్దుకుంది. భాషలు, ప్రాంతాలు మధ్య మరింత సహకారం పెంపొందించడమే లక్ష్యంగా, భారతీయ సినిమా వైవిధ్యాన్ని, ప్రపంచ స్థాయి ఆకాంక్షలను ప్రతిబింబించేలా ఈ వేదిక రూపొందించబడింది. ఇకపై విడివిడిగా కాకుండా, భారతీయ సినిమా ఒకే సాంస్కృతిక శక్తిగా నిలబడే దిశగా ఇది కీలకమైన అడుగుగా భావిస్తున్నారు. సెలబ్రిటీ క్రికెట్ లీగ్ (CCL), SIIMA ప్రమోటర్లు విష్ణు వర్ధన్ ఇందూరి నాయకత్వంలో INCA ప్రారంభమవుతోంది. ప్రొడ్యూసర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా ముఖ్య పేట్రన్‌గా వ్యవహరిస్తుండగా, అంతర్జాతీయ స్థాయి సినీ అకాడమీలా గుర్తింపు పొందేలా దీన్ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. తొలి ఎడిషన్ కు కళ్యాణ్ జువెలర్స్ ప్రెజెంటింగ్ స్పాన్సర్‌గా చేరడం ఈ వేదికకు మరింత ప్రతిష్టను తెచ్చింది. అకాడమీలా రూపొందించిన ఈ అవార్డుల్లో పారదర్శకత, విశ్వసనీయత, సహచరుల గుర్తింపు ప్రధానంగా ఉంటాయి. హిందీ, తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, బెంగాలీ, భోజ్‌పురి, మరాఠీ, ఒడియా, పంజాబీ, అస్సామీ, గుజరాతీ భాషల్లో బెస్ట్ ఫిల్మ్, బెస్ట్ యాక్టర్, బెస్ట్ యాక్ట్రెస్ అవార్డులు ప్రదానం చేయబడతాయి. అదనంగా దర్శకత్వం, నటన, సంగీతం, టెక్నికల్ విభాగాలు, డెబ్యూ కేటగిరీల్లో ఆల్ ఇండియా స్థాయి అవార్డులు కూడా ఉంటాయి.